విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 5 మే 2025 పేజీలు : 5 వెల : 2.00


## భారత్ తో యుద్ధం మొదలైతే పాక్ నాలుగు రోజుల్లోనే ఖతం




భారత్,పాక్ ల మధ్య ఉద్రిక్తతల వేళ యుద్ధం గాని సమవిస్తే పాక్ కు ఇబ్బందులు తప్పవు.యుద్ధం మొదలైతే పాకిస్థాన్ వద్ద ఉన్న ఫిరంగులు కేవలం నాలుగు రోజుల్లోనే ఖాళీ అయిపోతాయని మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం పాక్ వద్ద అతి తక్కువ స్థాయిలో వీటి నిల్వలు ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు, సైనిక ఘర్షణల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఫిరంగి గుండ్లకు డిమాండ్ పెరగడంతో.. పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు వీటిని ఉత్పత్తి చేయడానికి నానా అవస్థలు పడుతున్నాయి. ఇటీవలి కాలంలో పాక్ యుద్ధ వనరులు చాలా వరకు ఉక్రెయిన్‌కు విక్రయించడంతో.. దాయాది వద్ద నిల్వలు పడిపోయాయి. ప్రస్తుతం ఉన్నవి కేవలం 96 గంటలకు సరిపోతాయని ఓ నివేదిక వెల్లడించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌పై పాక్ అనుసరిస్తున్న మోహరింపుల వ్యూహం విజయవంతం కావాలంటే శతఘ్నుల పాత్ర ముఖ్యం. కాగా.. ఎం109 హొవిట్జర్లకు 155 ఎంఎం గుండ్లు, బీఎం 21 సిస్టమ్స్‌కు 122 ఎంఎం రాకెట్లు ఆ దేశ సైన్యం రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేస్తాయి. వీటిల్లో 155 ఎంఎం గుండ్లను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసింది. భారత్ ఎదురుదాడి వ్యూహాన్ని అమలు చేస్తే మాత్రం పాక్ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా శతఘ్నులు, సెల్ఫ్‌ప్రొపెల్డ్ గన్స్, ఎంజీఎస్ వ్యవస్థల పనితీరు గణనీయంగా పడిపోనుంది.

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు:మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని ఆదివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూం రాలేదని, ఇప్పుడు ఊరూరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయన్నారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని, రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని, గ్రామాల్లో అందరూ కూర్చొని అర్హతలో అతిపెదవాడికి ఇల్లు రావాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## బియ్యం అమ్మితే రేషన్ కార్డు రద్దు




ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్నబియ్యాన్ని అమ్ముకుంటే చర్యలు తప్పవని రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.ఇలా అమ్ముకున్నవారి రేషన్ కార్డులు రద్దుచేస్తామని ఇప్పటికే ప్రకటించిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండంలోని అచలాపూర్ గ్రామంలో శనివారం అధికారులు 11 రేషన్ కార్డులు రద్దుచేశారు. వీరు రూ.16 చొప్పున 1.91 క్వింటాళ్ల బియ్యాన్ని అమ్ముకున్నారని అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం అమ్మినవారితోపాటు కొన్నవారిపైనా కేసులు నమోదుచేస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

## తెలంగాణ హైకోర్టు జడ్జి గిరిజాప్రియదర్శిని మృతి



తెలంగాణ హైకోర్టు జడ్జి గిరిజాప్రియదర్శిని మృతిచెందారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.పరిస్థితి విషమించి ఆదివారం తుదిశ్వాస విడిచారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్లోని మహా ప్రస్థానంలో అంత్యక్రియలు జరుగనున్నాయి. 2022 మార్చిలో ఆమె తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె మృతిపట్ల న్యాయమూర్తులు, న్యాయవాదులు, పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# వడ్డె ఓబన్న ఆశయాలు సాధించాలి...



**ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వడ్డె ఓబన్న విగ్రహా ఆవిష్కరణను పురస్కరించుకొని ఆదివారం రోజు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ర్యాలీలో పాల్గొని ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సోదరులు పెద్ద ఎత్తున్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ వడ్డె ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఓబన్న ఆశయాలను సాధించాలన్నారు. .ఆలేరు నియోజకవర్గంలో నా గెలుపుకు వడ్డెర సోదరులు ఉయ్యాల వారి నర్సింహా రెడ్డికి ఎలా తోడుగా ఉన్నారో వడ్డెర సోదరులు కూడా అలా నాకు కృషి చేశారని అన్నారు.తొలితరం స్వాతంత్ర్య సమర యోధుడు ఓబన్న అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి జీవితాంతం తోడుగా ఉండి అనేక పోరాటాలు చేసిన వ్యక్తి వడ్డే ఓబన్న. బడుగు బలహీన వర్గాల నుండి ఎదిగిన పోరాటయోధుడని విప్ కొనియాడారు. అలాంటి మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. వడ్డెర జాతికే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.

# కులగణనను స్వాగతిస్తున్నాం..కొత్త పెళ్లి ఆనంద్ యాదవ్



**యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదవ విద్యావంతుల వేదిక ఆగస్టు 25న 2023లో శుభం కన్వెన్షన్ నాగోల్ లో యాదవ యుద్ధబేరి సభని ఏర్పాటు చేసి 33 జిల్లాల యాదవులను ఏకం చేసి దాదాపు 15 వేల మందితో సభలు నిర్వహించి అందులో కులగణన వెంటనే చేపట్టాలని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ నాడు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు జనగణన అందులో కులగలను వెంటనే చేపట్టాలని ప్రతి జంతువుకు ప్రతి జీవికి లెక్కలు ఉన్నాయని , మనుషులకు అందులో కులాలకు ఎంతమంది ఉన్నారు..ఎన్ని కులాలు ఉన్నాయనే లెక్క లేదని జనగణన అందులో కులగణన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కులగలను పూర్తి చేసి కేంద్రానికి బిల్లు పంపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జనగణన చేపడతామని ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ విద్యావంతుల వేదిక సాధించిన విజయంగా భావిస్తున్నాం..అదేవిధంగా రాష్ట్రంలో ఎస్ ఎన్ టి రిజర్వేషన్ పునరుద్ధరణ మరియు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని రానున్న రోజులలోయాదవులకు మరిన్ని పదవులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

# మెరుగైన సౌకర్యాలు, వైద్యం అందించడమే ధ్యేయం..



**-వేములవాడలో ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు సుందరీకరుణ పనులు...**

**వేములవాడ , మే 04 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ప్రజలకు మెరుగైన కనీస సౌకర్యాలు, వైద్యం అందించడమే ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజ్ పల్లిలో రూ. కోటి 43 లక్షల తో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (%ఖూఎజ%) నిర్మాణానికి ఆదివారం ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన చెసి అనంతరం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. శాత్రాజ్ పల్లి చాలా చైతన్య వంతం కలదని, .ఎందరో ప్రభుత్వ ఉద్యోగులను అందించిన చరిత్ర దీనికి గలదని గుర్తు చేశారు. అనాడు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చెస్తూ ముందుకూ పోతున్నామని స్పష్టం చేశారు. శాత్రాజ్ పల్లిలో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ ప్రాంతం వైద్యానికి హబ్ గా ఏర్పడుతుందని వివరించారు. ఎవరు అడగకున్నా ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. సైడ్ డ్రైన్ నిర్మాణానికిరూ. 12 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని విప్ తెలిపారు. విప్ ప్రత్యేక చొరవతోనే,అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో హెల్త్ సెంటర్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుందరీకరణ పనులకు శంకుస్థాపన,వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ బస్టాండ్ నుండి చెక్ డ్యామ్ వరకు, మిగిలిన బండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. తిప్పాపూర్ నుంచి మూలవాగు ఎడమ వైపు రూ. 80 లక్షల తో సుందరీకరణ పనులను ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఒక ఆహ్లాదకమైన వాతావరణం కల్పించేందుకు నేడూ శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి పెద్ద పీట వేశామని ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామని తెలిపారు. శృంగేరి పీఠాధిపతి సలహాలు సూచనల మేరకే పనులకు శ్రీకారం చుట్టాలు ఉన్నామని వివరించారు. రాజన్న గుడి చెరువులోకి మురుగు నీరు కలవకూడ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యానికి బలైతున్న సోంపల్లి రైతులు



**-అకాల వర్షాలతో కన్నీరు మున్నిరవుతున్న రైతన్నాలు...**

**బుర్గంపాడు/ మనవార్త,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆ గ్రామల రైతుల పాలిట శాపంగా మారింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల బతుకులు మార్చాలి కానీ ఇక్కడ పరిస్థితులు దానికి భిన్నంగా రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. ఓ పక్క అధిక వర్షాలతో వాతావరణం రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే, మరోపక్క వ్యవసాయ సంబంధిత అధికారులు పనితీరుతో రైతులు అసహణానికి గురవుతున్న వైనం. అధిక వర్షాలతో రైతులు అవస్థలు పడుతూ అప్పుచేసి తారుబల్లాలు కొనుగోలు చేసి ధాన్యాన్ని ఒన్ను చేసుకుందాం అనుకుంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆ వాతావరణం కనబడటం లేదు. ఎగుమతులు జరుగుతాయని రైతు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నప్పటికీ వ్యవసాయ అధికారుల నుండి నిరాశే ఎదురవుతుంది. సంబంధిత వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని సోంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక చొరవ తీసుకొవాలని రైతులు కోరుతున్నారు.

# ఈదురు గాలులతో కూడిన అకాల రాళ్ల వర్షం, తడిసి ముద్దయిన ధాన్యం, ఆందోళనలో రైతన్న



**-చేగుంట...**

**మే 04, (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల లోని చందాయిపెట్, మక్కారాజ్ పెట్, పోతనపల్లి, కసన్ పల్లి, పెద్ద్ శివనూర్ గ్రామాలలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షాలు కురవడంతో కల్లాలో ఎండబెట్టిన వడ్లు పూర్తిగా తడిసి ముద్దయింది, భారీ వర్షానికి ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే సమయానికి ఇలా వర్షానికి కొట్టుకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు, స్పందించి తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, కొట్టుకుపోయిన వడ్లను, పంటలను, క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి షాక్..బిఆర్ఎస్ లో భారీ చేరికలు..



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంతో పాటు లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల చెందిన నాయకులు భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో ఆదివారం రోజు భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలన మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష అని , ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనను అంతమొందించుటకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఇటీవల భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన బీజేవైఎం జిల్లా నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్ వారి అనుచరగణంతో కలిసి నేడు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా దేవరుప్పల పృధ్వీరాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండల శాఖ సూచనలతో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టి , నిత్యం ప్రజల్లో ఉంటూ , ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తెలియ జేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు సుమారు 200 మంది చేరినట్టు భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి , గాదె కవిత నరేందర్ రెడ్డి , చెంగల వెంకట కిషన్ రావు , పిట్టల అశోక్ , మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ , మంచాల రవికుమార్ , గోరుకంటి బాలచందర్ , కొంతం లింగయ్య గౌడ్ , సుదర్శన్ రెడ్డి , పంజాల సతీష్ గౌడ్ , కొలను దేవేందర్ రెడ్డి , గోలి సంతోష్ రెడ్డి , జక్కి నగేష్ , యండి మిట్టు , దేవరకొండ శ్రీనివాస్ , పొట్ట అంజి , కొంతం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి...




**-జర్నలిస్టుగా సమాజానికి ఒక భరోసా ఇవ్వాలి...**


**-కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి సురేష్ లాల్...**

**-పహల్గం మృతులకు సంతాపం...**

**హన్మకొండ, మే 4(మనవార్త)**

సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు, సంఘటనలను, రాజకీయ ముఖ చిత్రాన్ని, ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబింబించాలి కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ అన్నారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022-2024 జర్నలిజం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం డైరెక్టర్ సురేష్ లాల్ మాట్లాడారు. పేదరికం నిరక్షరాస్యత ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తపన పడాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేధ (ఏఐ) మిషన్ లర్నింగ్ (ఎంఎల్) మీడియా స్వరూపాన్ని మార్చేశాయన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజం కోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందన్నారు. తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం కు చెందిన డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ... వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారన్నారు. వరంగల్ లోని జనధర్మ, వరంగల్ వాణి దినపత్రికలను తాను లెటర్ ప్రెస్ లో చూసానని, ప్రస్తుతం డిజిటల్ మీడియాను చూస్తున్నానని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం చదివిన విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా నడుచుకోవాలన్నారు. వారు వారి ప్రతిభను చూపిస్తా సమాజానికి ఉపయోగపడే వార్తలను రాయాలన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీయాలని సూచించారు. జర్నలిజం కోర్స్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు, పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, డాక్టర్ మోటె చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది ప్రనుప్,విద్యార్థులు ఈర్ల కుమార్, కుడుతాడి బాపురావు, దుబాసి రవీందర్, బి కమలాకర్, పున్నంచందర్, సునీత, మహెూన్నత, లోకేష్, కృష్ణ, అభిషేక్ రెడ్డి, కుమారస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నగర్ లో వృద్ధ దంపతుల హత్య




**మల్కాజ్గిరి జిల్లా మే 4 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్య నగర్ లో జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసులు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని బాలానగర్ డిసిపి.సురేష్ కుమార్ తెలిపారు. అల్వాల్ సూర్య నగర్ లో కనకయ్య రాజమ్మ అనే ఇద్దరు వృద్ధ దంపతులు హత్యకు గురి అయ్యారని సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. హత్య జరిగిన తీరును పరిశీలించి డాగ్స్ స్కార్డ్ క్లూస్ టీం తో ఆధారాలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. వృద్ధ దంపతులపై విచక్షణారహితంగా దొడ్డు కర్రలతో దాడి చేసి హతమార్చినట్లు గుర్తించామని అన్నారు. దంపతుల హత్యకు ఆర్థిక లావాదేవీల లేదా పాత కక్షల అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంట్లో నుండి నగదు బంగారం ఆభరణాలు అపహరణకు గురి అయ్యాయని కుటుంబ సభ్యులు చెప్తున్నారని సిసి కెమెరాల ఆధారంగా కూడా దర్యాప్తు కొనసాగుతుంది. గతంలో కనకయ్య వాచ్ మెన్ గా నిర్వహించేవాడని ఇటీవల తన సొంత గ్రామానికి వెళ్లి వచ్చినట్లు కుటుంబ సభ్యులు చెప్తున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా నిందితులని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు కూడా ఏర్పాటు చేశామని ఘటనపై వారి కుటుంబ సభ్యులను సైతం వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

## వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యానికి బలైతున్న సోంపల్లి రైతులు



**-రైతుల ఆవేదనను అర్థం చేసుకొని,సంబంధిత అధికారులు..**

**-లారీల కొరత,గన్ని బ్యాగ్స్ కొరతలతో రైతు కుదేలు...**

**-అకాల వర్షాలతో కన్నీరు మున్నిరవుతున్న రైతన్నాలు ...**

**బుర్గంపాడు/ మనవార్త,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆ గ్రామల రైతుల పాలిట శాపంగా మారింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల బతుకులు మార్చాలి కానీ ఇక్కడ పరిస్థితులు దానికి భిన్నంగా రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. ఓ పక్క అధిక వర్షాలతో వాతావరణం రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే, మరోపక్క వ్యవసాయ సంబంధిత అధికారులు పనితీరుతో రైతులు అసహణానికి గురవుతున్న వైనం. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రెండు భాగాలుగా విభజించటంతో మరిన్ని ఇబ్బందులు పడుతున్న రైతులు. రైతు పండించిన దాన్యం, కేంద్రానికి వచ్చి దాదాపు నెల కావస్తున్నా,ఎగుమతులు లేక ఎక్కడి చూసిన ధాన్యం కుప్పలే దర్శనమిస్తున్నాయి. ధాన్యం కుప్పలతో రైతు తిప్పల పడుతూ అధైర్య పడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం విడ్డూరం . అధిక వర్షాలతో రైతులు అవస్థలు పడుతూ అప్పుచేసి తారుబల్లాలు కొనుగోలు చేసి ధాన్యాన్ని ఒన్ను చేసుకుందాం అనుకుంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆ వాతావరణం కనబడటం లేదు. ఎగుమతులు జరుగుతాయని రైతు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నప్పటికీ వ్యవసాయ అధికారుల నుండి నిరాశే ఎదురవుతుంది. గన్ని బ్యాగ్స్, లారీల కొరత కారణాలను సాకుగా చూపుతూ రైతులకు అధికారులు పంగనామాలు పెడుతున్నారు. అయినప్పటికీ రైతు ధైర్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటే పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందన్న ఆశను కాస్త నిరాశ పరుస్తున్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని సోంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక చొరవ తీసుకొవాలని రైతులు కోరుతున్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు




**-నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**-హాజరైన వివిధ శాఖల జిల్లా అధికారులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం రోజు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలలో వివిధ శాఖల అధికారులు , ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి , భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూవి పైకి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడిందని అన్నారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ , ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటు పడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు , రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య , బీసీ సంఘాల ప్రతినిధులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ ఆధార్ తో దేశంలో ప్రతి పౌరునికి గుర్తింపు...



**-ప్రతి రైతుకు 16 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయం...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఫార్మర్ రిజిస్ట్రీ ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చి నట్లుగానే ప్రతి రైతుకు 16 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది.భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్ నిర్మించబడుతుంది. రెవిన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పీఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా , రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ , భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే శ్రీ చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల మాజీ మంత్రి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 4 మన (వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు . ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ చేకూరి కాశయ్య నిబద్ధత గల నిజాయితీ గలనాయకుడని, వారితో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషం అనిపించిందని వారి విగ్రహాన్ని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసేందుకు నా సహకారం ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అందరికీ సుపచరితుడు శ్రీ చేకూరి కాశయ్య ని, కొత్తగూడెం నడిబొడ్డులో శ్రీ చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు మాజీ మంత్రి వనమా కృషిఅమోఘమని, అధికారులు వద్దన్నా కూడా పట్టు పట్టి శ్రీ చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట కు వనమా ఈ స్థలాన్ని కేటాయించడం చాలా సంతోషమని అన్నారుఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూడల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ కాసాని లక్ష్మీ వలె ప్రజా పోరాటాలు సిద్ధం కావాలి కామ్రేడ్ కాసాని లక్ష్మి

## ఎనిమిదో వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కున్సోత్ ధర్మ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 4 (మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కాసాని లక్ష్మీ 8వ వర్ధంతి సభ కాత్రాల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది ఈ సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ లేని రోజుల్లో 1980 ఆ ప్రాంతంలో మహిళలను కాసాని అయిలయ్య సహచర్యంలో కూలీలు పోరాటం సారా వ్యతిరేక పోరాటంలో మహిళలను సమీకరించి ఆనాటి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాడిందని కామ్రేడ్ కాసాని అయిలయ్య1980లో జరిగిన వ్యవసాయ కూలీల పోరాటంలో ఆనాటి ప్రభుత్వం కాసాని జైల్లో వేస్తే అమరజీవి కామ్రేడ్ కంగాల బుచ్చయ్య గారి సహకారంతో అమరజీవి కామ్రేడ్ కాసాని లక్ష్మీ కంగాల బుచ్చయ్య ఇద్దరు కలిసి ?90 రూపాయలకు ఉన్న కూలిని 110 రూపాయలు పెంచే వరకు పోరాటం చేసి విజయం సాధించారని కాసాని లక్ష్మి ఎంపీటీసీగా సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ సర్పంచ్ గా ఆనాడు నోటువేయండి ఓటేయండి అనే నినాదంతో తమ జోలిలో 2 లక్షల రూపాయలు ప్రజలు జోలలో వేసి ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి 412 ఓట్లు మెజారిటీ తో గెలిపించుకున్నారని సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం అని కామ్రేడ్ కాసాని లక్ష్మఅభివృద్ధి అదేవిధంగా అనేక పరిశ్రమలు రావటానికి కృషి చేశారని కామ్రేడ్ కాసాని లక్ష్మీ మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని కామ్రేడ్ లక్ష్మీ సర్పంచ్ గా ఉంటూనే 2017 మే 4న గుండెపోటుతో మరణించారని వారి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా కాసాని లక్ష్మీ ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకుపోయి వారికిచ్చే నిజమైన ఘనమైన నివాళులు అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకల శ్రీను పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు గండమాల భాస్కరరావు బచ్చలకూర శ్రీను కొండె కృష్ణ గూని నాగచందర్ చప్పిడి వెంకటేశ్వర్లు నర్రా శివరామకృష్ణ నల్లగొపు పుల్లయ్య భూక్యా శంకర్ వీర్ల సత్యం బాలు వెంకటేశ్వర్లు జ్యోతిదిరా మద్దెబోయిన గోవర్ధన్ మురిపుటి నాగేష్ సోలం నాగరత్నసీనియర్ నాయకులు మైనేని వెంకటేశ్వర్లు చింతల శ్రీను కొరుబొయిన నాగేశ్వరావు చింతలపూడి కృష్ణ శాఖ కార్యదర్శి ఉగ్గం కోటేశ్వరరావు సట్టు నరసింహారావు చిమట వెంకటేష్ నల్లగొర్ల రమేష్ సిరిసిరి మురళి బాలు భద్రమ్మ కొండపల్లి సాయికుమార్ వీర్ల జయమ్మ తగరం రమేష్ కేసుపాక శ్రీను భూక్యా సుగుణ మురిపుటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన




**ఇల్లంతకుంట మే 04 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ఈనెల:5,6 తేదీలలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన వేయబడును.శ్రీ సరస్వతి భజన మండలి భక్త బృందం వారిచే శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన గత సంవత్సరం విజయవంతంగా ప్రదర్శించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర నాటకాన్ని ప్రేక్షకుల ప్రత్యేక అభ్యర్థన మేరకు ఈ సంవత్సరం కూడా పునఃప్రదర్శిస్తున్నాము.కావున ఈ వీర బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక 5వ తేదీ సోమవారం రోజున మొదటి భాగం,6వ తేదీ మంగళవారం రోజున రెండవ భాగం నాటక ప్రదర్శన ఉన్నందున స్థలం అనంతారంలో మార్కెట్ యార్డ్ లో సాయంకాలం 7:30 నిం:లకు మొదలగును కావున పెద్ద ఎత్తున ప్రజలు,భక్తా బృందాలు అందరు వచ్చి ఈ వీర బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనను తిలకించి ఆ యొక్క స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ సరస్వతి భజన మండలి భక్త బృందం వారు కోరుచున్నారు.

## యదా విధిగా ప్రజావాణి కార్యక్రమం



**-పలు సమస్యల పై దరఖాస్తులు ఇవ్వచ్చు...**

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గ్రామాలలో భూ భారతి అవగాహన సదస్సులు ముగిసినందున ఈ నెల 5వ తేదీన నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం యదా విధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి , వివిధ సమస్యల పై దరఖాస్తులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**ఇల్లంతకుంట మే04 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తూముకుంట్ల మోహన్ రెడ్డి సార్,మల్లేశం,ప్రధానోపాధ్యాయులు తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు అంతగిరి బాల పోచయ్య,ఎర్రోజు బ్రహ్మచారి,చేరాల రాజు,మద్దికుంట కనకయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ మే 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సీనియర్ నాయకులు చందా లక్ష్మయ్య, లక్ష్మి నర్సమ్మ వివాహ వార్షికోత్సవ వేడుకలు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్ లో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ చందా లక్ష్మయ్య లక్ష్మి నర్సమ్మ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి,వారి కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రం,నిండు దీవెనలు ఉంటాయని,అత్యంత వైభవంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన చందా లక్ష్మయ్య లక్ష్మి నర్సమ్మ కుటుంబ సభ్యులను అభినందించారు,ఈ కార్యక్రమంలో, చందా శ్రీనివాస్, నాగరాజు,చందా లక్ష్మయ్య లక్ష్మి నర్సమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గజ్వేల్ మే 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1989-1991 ఇంటర్మీడియట్ బ్యాచ్ సుదీర్ఘంగా 35 సంవత్సరాల తర్వాత సోషల్ మీడియా, వాట్సప్ గ్రూప్ ద్వారా అందరినీ ఏకం చేసి ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం గజ్వేల్ ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు,. ఈ సందర్భంగా

## శ్రీ కృష్ణాలయంలో ఘనంగా గాయత్రి హోమం



**గజ్వేల్ మే 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ కృష్ణాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గాయిత్రి హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు గాయిత్రి హోమం లో పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గాయిత్రి హోమం లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత పదిరోజులుగా భగవద్గీత పారాయణం విశిష్టత చిన్నారులకు వివరింప చేయడం జరిగిందని ఈరోజు ముగింపు సందర్భంగా గాయత్రి హోమం నిర్వహించడం జరిగిందని అన్నారు,

## నీట్ పరీక్ష ప్రశాంతం



**పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ మే 04(మనవార్త ప్రతినిధి): జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 4680 మంది గాను 4574 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 106 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. నీట్ పరీక్షకు హాజరైన అభ్యర్థుల హాజరు శాతం 97.73 గా నమోదయింది. జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించిన ఈ పరీక్ష మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. కాజీపేట మండలం కడిపికొండ శివారులోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ,సుబేదారిలోని యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు బాలరాజు,నవీన్ కుమార్, ఇతర అధికారులతో పాటు పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా వివాహిత మహిళ మృతి



**-చిన్న శంకరంపేట...**
**మే 04(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం గవలపల్లి మధిర గ్రామమైన అగ్రహారం గ్రామానికి చెందిన వట్టపు రాజయ్య కుమారుడు మహేష్ కు రెండు నెలల క్రితం వివాహం జరిగింది, వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామానికి చెందిన సాయిలు కూతురు పూజ ను ఇచ్చి వివాహం జరిపించారు, పూజ నేడు అత్తింట్లో మృతి చెందడంతో మృతురాలు పూజ తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో అగ్రహానికి గురైన మృతురాలు పూజ బంధువులు, కుటుంబ సభ్యులు, అగ్రహారం గ్రామానికి చేరుకొని పూజ భర్త మహేష్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు, దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది విషయం తెలుసుకున్న చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ తమ సిబ్బందితో వచ్చి మృతురాలి బంధువులను సముదాయించారు, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ సర్కిల్ సిబ్బందితోపాటు పోలీసు బలగాలను రప్పించి బందోబస్తు ఏర్పాటు చేశారు, తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలు మృతికి కారణలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి మండలం శేరీల్ల గ్రామానికి చెందిన పూజను చిన్న శంకరంపేట మండలం గవలపల్లి మధిర గ్రామమైన అగ్రహారం గ్రామానికి చెందిన వట్టపు మహేష్ కు ఇచ్చి గత మూడు నెలల క్రితం వివాహం జరిపించారని, భర్త మహేష్, అత్త వరకట్న వేధింపులు భరించలేకనే మృతి చెందినట్లు మృతురాలి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు,

## ఎల్కతుర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఎల్కతుర్తి మే 04( మన వార్త ప్రతినిది )**
ఆదివారం రోజున ఎల్కతుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకుంటూ, పాఠశాలలోని జరిగినటువంటి జ్ఞాపకాలు, గుర్తుతెచ్చుకొని విద్యార్థులతో పంచుకున్నారు. అలాగే విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఉపాధ్యాయులకు శాలువాలతో విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నూతన బస్సు స్టేషన్ మంజూరు చేయాలనీ వినతిపత్రం అందజేత



**ములుగు మే 4 మనవార్త**
ఆదివారం రోజున రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ములుగు జిల్లా కేంద్రంలో 4.80 కోట్లతో నూతన ఆర్టీసి బస్ స్టేషన్ శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర, రోడ్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కు మంత్రి వర్యులు సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలానికి నూతన బస్సు స్టేషన్ మంజూరు చేయాలనీ కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. ఆ వినతి పత్రంలో కన్నాయిగూడెం మండలం ఏర్పడిన నుండి మండల కేంద్రంలో బస్ స్టేషన్ లేదు అని, పెద్ద మొత్తంలో ఏటూరునాగారం నుండి మాదేపురం, బపాలపల్లి, కాళేశ్వరం సీరివాంఛ, మహారాష్ట్ర, ఛత్తిస్గాడ్ కు ప్రతి రోజు ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని, బస్ స్టేషన్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని దయచేసి కన్నాయిగూడెం మండల కేంద్రంలో నూతన బస్ స్టేషన్ మంజూరు చేసి నిర్మించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా,మండల ఇంచార్జి జాడి రాంబాబు,ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ ములుగు జిల్లా కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు,బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నగేష్,మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సునార్కని సాంబ శివ, మండల కో ఆర్డినేటర్, దుర్గం ప్రభాకర్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు యాకుబ్ పాషా, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ శిషిందర్,కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు చిట్యాల అరుణ్,పళ్ళ లచ్చబాబు,పళ్ళ శ్రీనివాస్, లచ్చబాబు, గడ్డం రవీందర్ సిద్దబోయిన సాగర్,సుమన్ మ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు వెళ్లి వస్తూ తీవ్ర గాయాలు చికిత్స పొందుతూ మృతి

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎఫ్డిసి మాజీ చైర్మన్...**




**గజ్వేల్ మే 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లివస్తుండగా, ఒకరు తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్గల్ మండలం తునికి మక్తా గ్రామానికి చెందిన చాకలి కనకయ్య (36) (బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త) గత ఆదివారం వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వెళ్లి వస్తుండగా, రాత్రి సమయంలో హుస్నాబాద్ వద్ద త్రాగునీటి కోసం కిందికి దిగగా వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో కనకయ్య తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో ఆయనకు అక్కడే ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా గత వారం రోజులుగా అక్కడ ఆయన చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు బార్య సౌజన్య, ఇద్దరు చిన్న పిల్లలు శాన్విక, హన్విక ఉన్నారు. అయితే ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ సంతోష వెంకటేష్ గజ్వేల్ లోని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి దృష్టికి తేగా, వారు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా రూ 15 వేల అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకయ్య మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి క్రమశిక్షణ గల కార్యకర్తను పార్టీ కోల్పోయిందని, బాధిత కుటుంబానికి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి ఆదుకోనున్నట్లు వివరించారు.

## బీజేపీ క్రియాశీల కార్యకర్తల సమావేశం



**గజ్వేల్ మే 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షుల మరియు క్రియాశీలక నాయకుల సమావేశం బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశ ముఖ్య అతిథులుగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ , గజ్వేల్ పట్టణ ప్రభారి మాజీ జడ్పిటిసి సింగం సత్తయ్య, సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ బీజేపీ గజ్వేల్ మున్సిపాలిటీలో గెలుపు ఖయం అని మున్సిపాలిటీ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో మాట్లాడారు అదే విధంగా ప్రతి వార్డులో బిజెపి ఉంటుందన్నారు కావును ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనబ చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్, బిఆర్ఎస్ బూటకపు హామీలను ప్రజలు గమనించి రెండు పార్టీలను బంగాళాఖాతంలో వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, బిజెపి మోర్చాల జిల్లా నాయకులు పెండ్యాల శ్రీనివాస్, మార్కంట్టి ఏగొండ, ఆలేటి సుమతి పట్టణ పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రముఖులు..



**జమ్మికుంట, మే 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో వివాహం జరిగిన రాహుల్ కార్తీక నూతన దంపతులను పలువురు ప్రముఖులు ఆశీర్వదించారు. జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో మాదాసు మొగిలి పుష్పలీల తనయుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, మాల విద్యార్థి విభాగం రాష్ట్ర జేఏసీ చైర్మన్ హైకోర్టు అడ్వకేట్ , మాదాసు రాహుల్ కార్తిక వివాహానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గద్దర్ కుమారుడు సూర్యం, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మందల భాస్కర్, దామల్ల సారయ్య , నాగం కుమార్ స్వామి తోపాటు పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మండల మహిళా అధ్యక్షురాలు స్వప్న కు సన్మానం



**జమ్మికుంట, మే 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా తోట స్వప్న ను నియామకం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ -బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఆకుల స్వప్న గృహం మోతుకూలగూడెం లో పార్టీ శ్రేణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య మాట్లాడుతూ జమ్మికుంట మండలం లో గ్రామ గ్రామాలు తిరిగి ఎక్కువ మంది మహిళా లను కాంగ్రెస్ పార్టీ లో సభ్యులుగా చేర్చాలని మరియు రాబోయే స్థానిక సంస్థలలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, హుజురాబాద్ నియోజకవర్గం యూత్ మాజీ అధ్యక్షులు సజ్జు, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, మాజీ టౌన్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గని శ్రీనివాస్, పొనగంటి రవీందర్, చారీ, రాజకొమురయ్య, పొనగంటి విష్ణువర్ధన్, తిరుపతి శ్రీనివాస్,నరిగే సుమన్, దొడ్డె నవీన్, పొనగంటి కుమార్ తదితరులుపాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో కోతుల దాడి..



**-మహిళకు తీవ్ర గాయాలు..**

**జమ్మికుంట/హుజూరాబాద్, మే 04( మన వార్త ప్రతినిధి):**
హుజూరాబాద్ పట్టణంలో కోతుల దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. తాజాగా విద్యానగర్ ప్రాంతంలో అడ్వకేట్ గోస్కుల శ్రీనివాస్ గల్లీలో కోతుల దాడికి పుల్లూరి త్రివేణి అనే మహిళ తీవ్రంగా గాయపడింది. దాడి సమయంలో కోతులు ఆమెను కరవడంతో ఆమె కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది.కోతులు వనాలను విడచి జన నివాస ప్రాంతాల్లోకి చొరబడి చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేయడం, ఇంటి లోని వస్తువులను ధ్వంసం చేయడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఫలితంగా ప్రజలు ఉదయం, సాయంత్రం సమయంలో ఇంటి బయటకు రావడానికి బయపడుతున్నారు.మున్సిపల్ అధికారులు, అటవీ శాఖ ప్రతినిధులు తక్షణమే స్పందించి కోతుల బెడదకు పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కోతుల దాడులను అడ్డుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొవలని హుజురాబాద్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# గార్డియన్ స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం



**జమ్మికుంట, మే 04( మన వార్త ప్రతినిధి):**
ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ ని (8121266344) సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మావోయిస్టులతో చర్చలు జరపండి



**-మావోయిస్టులు ఎవరు?**
**-ఎలాపుట్టుకొచ్చారు ?**
**-ఆలయ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ గాదె గుణసాగర్.**

**జమ్మికుంట, మే 4, (మన వార్త విలేకరి)**
'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టిందని,మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్' పేరిట అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసిందని, వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నదని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడాలను తగలబెడుతున్నదని,నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను, అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నదని,మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్నదని పేర్కొన్నారు. గతేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నదని,బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలుస్తుంది అని అన్నారు. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు, ఎక్కడినుంచి వచ్చారు అని ప్రశ్నించారు.అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు, ఆయుధాలు ఎందుకు చేపట్టారు, ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది, వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి, స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస, ఎవరి వికాసానికీ రక్తపాతం, ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి, ఎవరికి లాభం, మరెవరికి నష్టం అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభ్రదతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూతాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం.ఎందుకంటే ఆదివాసీల అంతం తర్వాత, మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం. భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు త్రీవ కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.

## బండ వేణు పుట్టినరోజు సందర్భంగా ఫోటో ఫ్రేమ్ ను అందించిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల

# హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్



**వేములవాడ మే 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ పట్టణానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఆదివారం బండ వెనన్న పుట్టినరోజు సందర్భంగా టీ గ్యారేజీలో పుట్టినరోజు సందర్భంగా ఫోటో ఫ్రేమ్ ను బహుమతి ని అందించిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్ బహుమతి అందించారు ఈరోజు పుట్టినరోజు సందర్భంగా చాలా సంతోషంగా ఉంది అని ఓదెల నరేష్ కోరుతున్నారు బండ వేణన్నా కుటుంబ సభ్యులు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుతున్న ఓదెల నరేష్ . ఈ కార్యక్రమంలో చేగుర్తి నవీన్, సింహాచలం హరి కృష్ణ, ఎన్నారం రమేష్, టీ గ్యారేజ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

# రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ



**-ఆపదలో రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న రైతు స్వరాజ్య వేదిక...**

**జమ్మికుంట, మే 4(మనవార్త)**
రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ. జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామానికి చెందిన చెందిన బొరాల రాజేందర్ కౌలు రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే భూమిని కౌలు తీసుకొని పత్తి సాగు చేసినాడు. పంట దిగుబడి రాకపోవడం వలన 10 లక్షల వరకు అప్పులు అయినాయి. తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇతనికి ఇద్దరు పిల్లలు, కూతురు, కొడుకు ఉన్నారు. ఆరె కులం, అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక తరఫున పరామర్శ చేసి వారి కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ.40,000/-లు ఆర్థిక సహాయంతో బర్రె కొని ఇవ్వడం జరిగింది. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య గార్లు సమన్వయ కర్తలుగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య , ఇంజం చైతన్య, వెంకటేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వ ప్రవేశపెట్టిన 194 జిఓల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు రూ.6,00,000/-లు, నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు, ఎక్స్ గ్రేషియ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక, ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ, కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,ముక్క ఐలయ్య రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య లు పాల్గొన్నారు.